నడకదారే రాజమార్గం

- ఫుట్‌పాత్‌పైకి ఎక్కుతున్న ద్విచక్ర వాహనాలు
- పాదచారులకు ప్రాణసంకటం
- కేబీఆర్ పార్కు చుట్టూ ఇదే పరిస్థితి

బంజారాహిల్స్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌లు ప్రధాన రోడ్డుగా మారుతున్నాయి. ట్రాఫిక్ నుంచి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనదారులు ఫుట్‌పాత్‌లు ఎక్కుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలను తొలగించి మరీ రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. బంజారాహిల్స్ కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు చుట్టూ వాకింగ్ చేసే వారి కోసం హెచ్ఎండీఏ ప్రత్యేకంగా వాకింగ్ పాత్ ఏర్పాటు చేసింది. దీనికి ఆనుకొని రోడ్డు మీద వెళ్లే పాదచారుల కోసం విశాలమైన ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేశారు. కేబీఆర్ పార్కు చుట్టూ దాదాపు ఐదు కిలోమీటర్ల మేర అన్నిచోట్లా ఫుట్‌పాత్‌లు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌ల పైకి ద్విచక్ర వాహనాలు ఎక్కుతుండడం పెద్ద సమస్యగా మారింది.

ట్రాఫిక్‌జామ్ నుంచి తప్పించుకునేందుకు..

హిల్స్‌లో విశాలమైన రోడ్లు ఉన్నాయి. అయినప్పటికీ వాహనాల రాకపోకల సంఖ్య తీవ్రంగా ఉండడంతో నిత్యం ట్రాఫిక్‌జామ్ అవుతోంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఈ క్రమంలో బంజారాహిల్స్ సీవీ మ్యాక్స్ నుంచి చెక్‌పోస్టుకు వెళ్లే వాహనాలు రోడ్డు మీద ఆగకుండా ఫుట్‌పాత్‌లను ఎక్కించి ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం వేళలో పెద్దగా ఇబ్బందులు తలెత్తనప్పటికీ సాయంత్రం సమయాల్లో వాకర్లు తీవ్ర అగచాట్లకు గురవుతున్నారు. వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనాలకు భయపడి చాలామంది వాకర్లు ఫుట్‌పాత్‌లు ఎక్కేందుకు కూడా భయపడుతున్నారు. ఫిలింనగర్, బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12లో ఫుట్‌పాత్‌లపై కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అసలే చిన్నగా ఉన్న రోడ్డు నెంబర్.12లోని ఫుట్‌పాత్‌పై ద్విచక్ర వాహనదారులు సర్కస్ ఫీట్లు చేస్తూ ప్రయాణిస్తున్నారు.


ఫుట్‌పాత్ మీద నుంచి వెళ్తున్న ద్విచక్ర వాహనాలు

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు



ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటాం. ఫుట్‌పాత్‌లు నడిచే వారికి కేటాయించినవి. వాటిపై వాహనాలు నడపడం మంచి పద్ధతి కాదు. ఇలాంటి చర్యల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి. గతంలో ఇలాంటి వాహనదారులను పట్టుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం. సమస్య కాస్త తగ్గింది. ఇప్పుడు మళ్లీ మొదలైతే చలానాలు వేయడంతోపాటు దారికి రాకపోతే కేసులు పెడతాం.

● కట్టా హరిప్రసాద్, పశ్చిమ మండలం ట్రాఫిక్ ఏసీపీ

సిమెంట్ దిమ్మెలు కట్టినా..

గతంలో ఫుట్‌పాత్‌లపై ద్విచక్ర వాహనాలు ఎక్కకుండా నిరోధించేందుకు ట్రాఫిక్ పోలీసులు మూడుచోట్ల సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేశారు. పాదచారులు మాత్రమే నడిచేలా వీటిని నిర్మించారు. దీంతో కొంతకాలం పాటు వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. కానీ, కొందరు దిమ్మెలను తొలగించారు. ద్విచక్ర వాహనం పట్టేలా తయారు చేసుకొని యథేచ్ఛగా ఫుట్‌పాత్‌లపై ప్రయాణిస్తున్నారు.

రాత్రి కాగానే..

కేబీఆర్ చుట్టూ ఉన్న ఫుట్‌పాత్‌లు ఇప్పుడు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నాయి. కొంతమంది ఫుట్‌పాత్‌ల మీద రాత్రి పొద్దుపోయే వరకు ఉంటూ మహిళలను వేధిస్తున్నారు. ఇంతే కాక చోరులు కూడా రెచ్చిపోతున్నారు. రెండు నెలల క్రితం గుర్తు తెలియని వారు పార్కింగ్‌లో పెట్టిన కారు అద్దాలు పగులకొట్టి అందులో ఉన్న పర్సును దొంగలించారు. ఇలాంటి సంఘటనలు గతంలో కూడా చోటు చేసుకున్నాయి. ఈ సమస్యలను అధిగమించేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని పాదచారులు కోరుతున్నారు.


ప్రదర్శనలో ఉత్పత్తులను చూస్తున్న సందర్శకులు

నేటితో ముగియనున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

బంజారాహిల్స్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): రాబోయేది శుభకార్యాలు, పండుగల సీజన్. ఎక్కడకు వెళ్లినా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలబడాలని అందరూ భావిస్తారు. ఇందుకు ఫ్యాషనబుల్‌గా ఉండే ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు నగర వాసులు మొగ్గు చూపిస్తుంటారు. ఈ నేపథ్యంలో బంజారాహిల్స్ రోడ్డు నెంబరు.12 కళింగ కల్చరల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో మహిళల మనసు దోచుకుంటోంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ఈనెల 10తో ప్రదర్శన ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

యూసుఫ్‌గూడలో ట్రాఫిక్ ఆంక్షలు

● వార్ 2 సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా..

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఆదివారం వార్ 2 సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా యూసుఫ్‌గూడ పోలీస్ లైన్స్ ప్రాంతంలో సాయంత్రం ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జూబ్లీ చెక్‌పోస్ట్, యూసుఫ్‌గూడ బస్తీ మధ్యలో వాహనాలను మళ్లిస్తామని తెలిపారు. జూబ్లీ చెక్‌పోస్ట్ నుంచి యూసుఫ్‌గూడ వైపునకు వచ్చే వాహనాలను కృష్ణానగర్ జంక్షన్ శ్రీనగర్ కాలనీ వైపునకు, మైత్రివనం వైపు నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్లే వాహనాలను యూసుఫ్‌గూడ బస్తీ, ఆర్‌బీఐ క్వార్టర్స్ మీదుగా కృష్ణానగర్ జంక్షన్ వైపునకు మళ్లిస్తారు. మైత్రివనం వైపు నుంచి బోరబండ వైపునకు వెళ్లే వాహనాలను సవేరా ఫంక్షన్ హాల్, కృష్ణకాంత్ పార్కు, కళ్యాణ్‌నగర్ వైపునకు, బోరబండ నుంచి మైత్రివనం వైపునకు వెళ్లే వాహనాలను కళ్యాణ్‌నగర్ జంక్షన్, జీఎస్‌టీ కాలనీ మీదుగా ఎస్ఆర్‌నగర్ వైపునకు మళ్లిస్తారు. ఈ రూట్లలో తిరిగే వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి రద్దీని నివారించాలని ఆయన కోరారు.


ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన క్రైమ్ విభాగం కానిస్టేబుల్ బి.భానుకుమార్ ఓ చోరీ కేసులో నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈయనకు సీపీ సీవీ ఆనంద్ రివార్డు అందజేశారు

● ఖైరతాబాద్, ఆంధ్రజ్యోతి

ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకట్‌రెడ్డి

ఖైరతాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బి.వెంకట్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ స్థానంలో ఇప్పటి వరకు బాధ్యతల్లో ఉన్న రాజశేఖర్ రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. రాంగోపాల్‌పేట పీఎస్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన వెంకట్‌రెడ్డి ఖైరతాబాద్‌కు బదిలీ అయ్యారు. ఇరువురు ఇన్‌స్పెక్టర్లు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రాజశేఖర్‌ను డీఐ సైదిరెడ్డి, ఎస్ఐలు సందీప్‌రెడ్డి, రమణ, సిబ్బంది సత్కరించి ఆప్యాయంగా వీడ్కోలు పలికారు.


వెంకట్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తున్న రాజశేఖర్

బీసీ రిజర్వేషన్ల సాధనకు ఆమరణ దీక్ష చేపట్టాలి

బర్కత్‌పుర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల సాధనకు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితను ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆమరణ దీక్ష చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. శనివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అఖిలపక్షం బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలన్నారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నేతలు వేద అర్జున్, తేజస్, విప్లవ్, రుద్రాణ్, దేవాన్ష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహం


ధ్వంసమైన అంబేడ్కర్ విగ్రహం వెనకభాగం

సుభాష్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం

అమీర్‌పేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్ సుభాష్‌నగర్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. 60 ఫీట్ల రోడ్డు అయ్యంగార్ బేకరీ నుంచి స్వామి టాకీస్‌కు వెళ్లే రోడ్డు మార్గం సుభాష్‌నగర్‌లో ఉన్న విగ్రహాన్ని రాత్రి వేళలో రాళ్లతో కొట్టి ధ్వంసం చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. శనివారం ఉదయం దళిత సంఘం నేతలు సంతోష్‌కుమార్, రామేశ్వరం రమేష్, ప్రసాద్ తదితరులు ఘటన స్థలానికి వచ్చి ఆందోళన చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా ఓ మతిస్థిమితం లేని వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు గుర్తించారు.

అంతరిస్తున్న జాతులపై పరిశోధనలు జరగాలి

● ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డైసీ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో ఆదివాసీలు, వెనకబడిన జాతులపై అధ్యయనం చేసి సమాజంలో ఆయా జాతుల ఉనికికి గుర్తింపును తీసుకురావాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ఉస్మానియా యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ.డైసీ గుర్తు చేశారు. ఓయూ ఎస్సీ, ఎస్టీ సెల్, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్(ఏఎస్‌యూ) ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఐ.డైసీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా నేటికీ సమాజంలో అసమానతలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక జాతులు అంతరించిపోయే దుస్థితిలో ఉన్నాయంటే సమాజంలో కొన్ని వర్గాల ప్రజలకే సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రొఫెసర్ రేగ రాజేందర్ మాట్లాడుతూ... నేటికీ ఆదివాసీ జాతులలో విద్య, వైద్యం, ఆరోగ్యం అందక అడవులకే పరిమితమవుతున్నారని అన్నారు. ఆదివాసీ సమాజంపై విస్తృతంగా పరిశోధనలు, డాక్యుమెంటేషన్ ఏర్పాటు చేసి ఆదివాసీ సంస్కృతి, వేల్పులు, జాతర్లపై ప్రజలకు అవగాహన కల్పించి జాతిని జాగృతం చేయాల్సిన బాధ్యత ఆదివాసీ విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ జి.ఉపేందర్, మైనారిటీ సెల్ డైరెక్టర్ డాక్టర్ హమీద, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ ఊకే రాము, ప్రభుత్వ లీగల్ సెల్ అధికారి సుష్మ, ఆదివాసీ పరిశోధక విద్యార్థులు ఆరేం అరుణ్ కుమార్, కల్తీ వెంకన్న, బొచ్చు నరేష్, కుంజ కోటి, పీజీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.


మహనీయుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్లు

వైభవంగా బండనారసింహుడి వార్షికోత్సవం

ఖైరతాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బండనరసింహస్వామి 279వ వార్షిక మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఖైరతాబాద్‌లో స్వయంభువుగా వెలసిన నరసింహస్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరి కనిపించారు. శుక్రవారం ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారి సేవాకాలం, బాలభోగము, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము, స్వామివారి కల్యాణం, నిత్య హోమం నిర్వహించారు. రాత్రి జరిగిన పల్లకీ సేవకు ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరై పల్లకీ మోశారు. స్వామివారి ఉత్సవమూర్తిని ఖైరతాబాద్‌లోని అన్ని పురవీధుల్లో అర్ధరాత్రి వరకు ఊరేగించారు. అడుగడుగునా స్థానికులు కొబ్బరికాయలు, దీపంతలు, నీళ్ల శాఖలతో స్వాగతం పలికి పూజలు చేశారు. ఆలయంలో విజయారెడ్డితో పాటు వైష్ణవ సంఘం అధ్యక్షుడు అశ్వపురం వేణుమాధవ్, ప్రముఖ నిర్మాత, దర్శకుడు లయన్ సాయివెంకట్, రాజేందర్ యాదవ్, మహేందర్‌బాబు, మహేష్‌యాదవ్ పూజలు చేశారు. ఆలయ అర్చకులు తింత్రిణీపురం శ్రీహరిస్వామి, వెంకటేష్‌స్వామి తదితరులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్నదానం చేశారు.


పల్లకీ సేవలో కార్పొరేటర్ విజయారెడ్డి, భక్తులు

నేడు బాలాజీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. కాలనీ ఆవిర్భావం తర్వాత తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోబోతున్నారని స్థానికులు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం బాలాజీనగర్‌లోని హౌసింగ్‌బోర్డు కమ్యూనిటీ హాల్‌ను సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, అదే రోజున సాయంత్రం ఎన్నికల ఫలితాలు వెలువడుతాయని నిర్వాహకులు తెలిపారు. కాగా, అధ్యక్ష పదవి కోసం సాధు ప్రతాప్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి పోటీ పడుతున్న విషయం తెలిసిందే. కాలనీలో నివాసం ఉండే నాయకులు, ప్రజలు బహిరంగంగా ఏ ఒక్క వర్గానికి సంపూర్ణ మద్దతు ఇవ్వకుండా మౌనంగా ఉన్నారు. ఎవరికి పట్టం కడతారోననే ఆసక్తి నెలకొంది.

బల్కంపేట ఎల్లమ్మకు రాఖీలు, పండ్లతో అలంకారం

అమీర్‌పేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం బల్కంపేటను ఎల్లమ్మకు దీపాల హారతి ఇచ్చి రాఖీలు, పండ్లు, పూలతో సుందరంగా అలంకరించారు. రాఖీ పౌర్ణమిని పరస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు అమ్మవారిని దర్శించుకున్నారు.


రాఖీలు, పండ్లు, పూలతో అలంకృతురాలైన బల్కంపేట ఎల్లమ్మ

శిల్పారామంలో కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు

మాదాపూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాఖీ పండుగను పురస్కరించుకొని మాదాపూర్ శిల్పారామంలోని ఎంపీ థియేటర్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీ కృతి నృత్య అకాడమీ డాక్టర్ రోజని వల్లభనేని శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, పుష్పాంజలి, చంద్రచూడ, చరణములే నమ్మితి, ఆత్మ రామ, బృందావనం, కల్యాణ రామ, శివతాండవం, రామాయణ శబ్దం, ధనశ్రీ తిల్లాన అంశాలను కంతి, అను, వేదం, అక్షద, రజ్వీ, సుకన్య, ఆద్య, రితిక, మహశ్రీ, గుణ తస్మిత ప్రదర్శించి మెప్పించారు. రామ నాటక నికేతన్ మంజుల రామస్వామి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో కుండలపై దీపాలతో వసుధైక కుటుంబం, శివస్తోత్రం, నటనమాడారు. గోపిక మాధవం అంశాలను వరేణ్య, స్మితిక, వర్షిక, సాన్విత, అనుష్క, ఆకృతి, వర్ష, రెబెక్కా, వంశిక, శరణ్య, సహస్ర, సంధ్య, తనుశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.


సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న కళాకారులు


కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రాఖీ కట్టిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు రాఖీ కడుతున్న మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, మహిళలు


మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి కుమారుడు జయవర్ధన్‌రెడ్డికి రాఖీ కడుతున్న దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు మాగంటి అక్షరనాగ, మాగంటి దిశిర

అనుబంధానికి ప్రతీక రాఖీ


బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూతురు నర్సింహకు స్వీట్ తినిపిస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి


మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డికి రాఖీ కడుతున్న బోరబండకు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు హాజెరా సుల్తానా


వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిషన్ జాతీయ కార్యదర్శి డా.పి.వి.రవిశేఖర్‌రెడ్డికి రాఖీ కడుతున్న ముస్లిం మహిళ


బోరబండ కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసియుద్దీన్‌కు రాఖీ కడుతున్న మహిళలు


అమీర్‌పేటలో రాఖీ కడుతున్న సోదరీమణులు

బంజారాహిల్స్/అమీర్‌పేట/ఎర్రగడ్డ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోదరీమణులు సోదరులకు రాఖీ కట్టి అనురాగాలను పంచారు. సోదరులు తోబుట్టువులకు నగదు, చీరె, సార పెట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు మాగంటి అక్షరనాగ, మాగంటి దిశిర హిమాయత్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుమారుడు జయవర్ధన్‌రెడ్డికి రాఖీ కట్టారు. ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు మాజీ కార్పొరేటర్ బి.భారతీనాయక్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నేతలు రాఖీ కట్టారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులకు, శ్రేయోభిలాషులకు రాఖీ కట్టారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి ఆయన కార్యాలయంలో మహిళలు రాఖీ కట్టారు.


మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి రాఖీ కడుతున్న మహిళలు


మాజీ కార్పొరేటర్లు కంజర్ల సదాశివ యాదవ్, కిలారి మనోహర్‌కు రాఖీలు కడుతున్న బ్రహ్మకుమారీలు

ఆవులను దొంగిలిస్తున్న ముగ్గురి అరెస్టు

బోయినపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆవులను దొంగిలిస్తున్న ముగ్గురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బోయినపల్లి డీఐ సర్దార్ నాయక్ వివరాల ప్రకారం.. బోయినపల్లి మార్కెట్ యార్డ్ వద్ద జెర్సీ ఆవును వాహనంలో దొంగిలిస్తుండగా మొహమ్మద్ హస్మత్ ఖురేషి, రఫీక్, మొహమ్మద్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. సయ్యద్ రఫీక్ ఉద్దీన్, ఎండీ తబ్రేజ్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. అరెస్టు అయిన నిందితులపై గతంలో కుకునూర్‌పల్లి, అల్లాదుర్గ్, ఆర్వపల్లి, మనోహరాబాద్, నిజామాబాద్ టు, త్రీ, ఫోర్ టౌన్‌లు, రెంజల్, చేరియల్, మార్క్యాక్, సిద్దిపేట త్రీటౌన్, కొమరవెల్లి, కొండాపూర్, ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో సుమారు 30 నుంచి 40 కేసులు నమోదయి ఉన్నాయని అలాంటి వారితో సమాజానికి ప్రమాదమని డీఐ తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు.



జాబ్ మేళాలో యువతతో మాట్లాడుతున్న కార్డినల్ పూల ఆంథోని

యువత నైపుణ్యాలు పెంచుకోవాలి: ఆంథోని

రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): నైపుణ్యం గల యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని అందుకనుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడంపై దృష్టి సారించాలని కార్డినల్ పూల ఆంథోని అన్నారు. శనివారం సికింద్రాబాద్ సెయింట్‌మేరీస్ స్కూల్ ఆర్కిడయోసిస్ ఆఫ్ హైదరాబాద్.. దిశ డాన్ బోస్కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జాబ్ మేళాలో 53 కంపెనీల ప్రతినిధులు పాల్గొని హాజరైన 720 మందిలో 410 మందిని ఎంపిక చేసి,160 మందికి నియమాక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్,డాన్‌బోస్కో సంస్థ ముఖ్య అధికారి ఫాదర్ థామస్, ఫాదర్ బాలశౌరి, ఇన్నయ్య, శరత్, ఇవాన్ వాజ్ తదితరులు పాల్గొన్నారు.



కేకు కట్ చేస్తున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్, టీపీసీసీ సెక్రటరీ నరసింహన్

కోలాహలంగా యూత్ కాంగ్రెస్ ఫార్మేషన్ డే వేడుకలు

తిరుమలగిరి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ ఫార్మేషన్ డే వేడుకలు బొల్లారం డౌటన్ బజార్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఆధ్వర్యంలో శనివారం కోలాహలంగా జరిగాయి. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నరసింహన్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని యూత్ కాంగ్రెస్ ఎంతో బలోపేతం చేస్తుందన్నారు. ఇక్కడ పనిచేసిన యువత రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నో పదవులను చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు చేరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవి బాల్‌రాజ్, నాగేందర్, గాంధీ, నరేందర్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు రషీద్ పాల్గొన్నారు.

భూలక్ష్మమ్మ దేవాలయంలో పూజలు

తిరుమలగిరి ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి పురస్కరించుకుని బొల్లారం డౌటన్ బజార్ భూలక్ష్మమ్మ దేవాలయంలో శనివారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరవింద్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నరసింహన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చన, అభిషేకం, కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నరేందర్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రషీద్, గాంధీ తదితరులు ఉన్నారు. అదేవిధంగా బొల్లారంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ సేవక్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. లాల్‌బజార్ లోని శ్రీ మహా కాళి దేవాలయంలో అమ్మవారికి అభిషేకం, అర్చన, కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

బౌద్ధనగర్, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ శ్రీనివాసనగర్‌లో శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలకరించి, మేళతాళా లు, బాజాభజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో శ్రీదేవీ, భూదేవీ సమే త వెంకటేశ్వరస్వామి వారి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. స్వామివారి జాతక నక్షత్రమైన శ్రవణ నక్షత్రం సందర్భంగా ఈ కళ్యాణోత్సవాన్ని నిర్వహించామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ రాజేశ్‌కుమార్, అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, వేణుగోపాలరావులు తెలిపారు. ఆలయ ప్రతినిధులు బాలభాస్కర్, అత్మారామసూర్యసుబ్రమణ్యం, శివశంకరన్, నారాయణన్, సుజయ్ శ్రీనివాస్, షణ్ముకరావులతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



తుకారాంగేట్ పీఎస్‌లో ఫిర్యాదు చేసిన దళిత బహుజన ఫ్రంట్ ప్రతినిధులు

దాడికి పాల్పడిన నిందితులను అరెస్ట్ చేయాలి

అడ్డగుట్ట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ రోజున కుల వివక్ష పాటించి దళితులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్, గోపాలపురం ఏసీపీ సుబ్బయ్యను కోరారు. ఈ సందర్భంగా తుకారాంగేట్ పోలీస్ వద్ద ఆయన మాట్లాడుతూ గత నెల 26న బోనాల పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్ బస్తీలో బీఎస్‌పీ పార్టీ ఫ్లెక్సీలను ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈశ్వర్ ఏర్పాటు చేశాడు. ఫ్లెక్సీలు కట్టడం జీర్ణించుకులేని బస్తీకి చెందిన సందీప్‌తో పాటు మరికొంత మంది వాగ్వాదం చేసి అనంతరం ఈశ్వర్‌పై దాడి చేశారు. బాధితుడు పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో కాసేపటికి తుకారాంగేట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. దాడిలో గాయపడ్డ ఈశ్వర్‌ను పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. దాడిచేసిన వారిపై తుకారాంగేట్ పోలీసులు చర్యలు తీసుకోలేదని, దాడికి పాల్పడిన సందీప్‌తో పాటు మరో 14 మందిని అరెస్టు చేయాలని తాను తుకారాంగేట్ పోలీసుల్ని ఆశ్రయించానన్నారు. లేదంటే ఈ కేసు నగర పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని కోరారు.



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు రాఖీ కడుతున్న సోదరీమణులు



సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు రాఖీ కడుతున్న సోదరి శకుంతల



సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు రాఖీ కడుతున్న అక్కాచెల్లెళ్లు

రాఖీలు కట్టి.. స్వీట్లు తినిపించి

ఆత్మీయత చాటుకున్న అక్కాచెల్లెళ్లు

మారేడుపల్లి, రెజిమెంటల్‌బజార్, బౌద్ధనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆడబిడ్డల ఆర్థిక సాధికారతే అసలైన రక్షాబంధన్ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డు, జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులు ఆశా, అంగన్ వాడి కార్యకర్తలు, నియోజకవర్గంలోని మహిళా సోదరీమణులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు రాఖీలు కట్టి దీవించారు.

అలాగే సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ నివాసంలో ఆయన సోదరి శకుంతల రాఖీ కట్టారు. నియోజక వర్గానికి చెందిన మహిళా నాయకులు కూడా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సీతాఫల్‌మండి నామాలగుండులో స్థానిక కార్పొరేటర్ సామల హేమ నివాసంలో తన సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు.

తలసాని నివాసంలో..

మారేడుపల్లి, (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలోని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ నివాసంలో శనివారం రాఖీ సంబురాలు ఘనంగా జరిగాయి. తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు తన అక్కాచెల్లెలు రాణి, వాణి, లక్ష్మీ రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే సోదరులు మహేశ్‌యాదవ్, ధర్మేందర్‌యాదవ్, స్కైలాబ్‌యాదవ్‌లకు కూడా రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌కు తన సోదరీమణులు శ్వేత, స్వాతి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అలాగే వెస్ట్ మారేడుపల్లిలోని కార్యాలయం వద్దకు సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, యువతులు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అలాగే సికింద్రాబాద్‌కు చెందిన బ్రహ్మకుమారీలు వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తలసానికి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.



వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబ సభ్యులు

ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇంట్లో ..

బోయినపల్లి, (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోయినపల్లిలోని ఆయన నివాసంలో రాఖీ పౌర్ణమి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. మల్లారెడ్డి అక్క చెల్లెల్లు నాగమణి, కళామణి, కళావతి, ప్రమీల ఆయనతో పాటు నర్సింహా రెడ్డి, గోపాల్ రెడ్డిలకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్క చెల్లెలు ఇంటికి వచ్చి రాఖీ పాల్గొంటున్నందుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, తోటి తోబుట్టువులు ఆశీర్వదిస్తే మనకు ఎంతో సుఖ సంతోషాలు దక్కుతాయని అన్నారు. కార్యక్రమంలో మల్లారెడ్డి సతీమణి కల్పన రెడ్డి, కుమారుడు భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీతాఫల్‌మండి నామాలగుండులో సోదరులకు రాఖీలు కడుతున్న కార్పొరేటర్ సామల హేమ

దేశంలో 'మత స్వేచ్ఛ సత్యమా.. స్వప్నమా' పై జాతీయ సదస్సు



భారత రాజ్యాంగ హక్కులు కాపాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్న క్రైస్తవ మతస్థులు

రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మైనార్టీల హక్కుల భంగం కలిగించడంతో పాటు దాడులు పెరిగిపోతున్నాయని అప్రమత్తం కాకపోతే భవిష్యత్తులో వారి ఉనికికే ప్రమాదమని సుప్రీంకోర్టు న్యాయవాది,ఏడీఎఫ్ ఇంటర్నేషనల్ ఏసియా అడ్వకసీ తెహ్మీనా ఆరోరా అన్నారు. సికింద్రాబాద్‌లోని సెంటినరీ బ్యాప్టిస్ట్ చర్చిలో సివిల్ రైట్స్ ఇన్సియేటివ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం భారతదేశంలో మత స్వేచ్ఛ సత్యమా.. స్వప్నమా.. అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో కీలకోపాన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో జరుగుతున్న మత మార్పిడి పేరుతో జరుగుతున్న దాడులు, వివక్ష, న్యాయం కోసం చేసిన పోరాటాలను వివరించారు. సుప్రీంకోర్టు న్యాయవాది ఫ్రాంక్లిన్ సీజర్ థామస్ మాట్లాడుతూ.. రాజ్యాంగ విరుద్ధంగా క్రైస్తవ మతం తీసుకున్న దళితుల రిజర్వేషన్లను తొలగిస్తు 1950 లో ఇచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వుల గురించి వివరించారు. దివంగత నేత, వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరి వైఎస్ విమలమ్మ మాట్లాడుతూ.. కొద్ది కాలంగా చర్చిలపై, క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయని ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. సీఆర్ఐఐ వ్యవస్థాపకులు, మాజీ అదనపు డిజీపీ బాబురావు,మాజీ ఐఏఎస్ అధికారులు శామ్యుల్ ఆనంద్, మిన్నీ మాథ్యూస్ మాట్లాడుతూ.. బీజేపీ పాలి త రాష్ట్రాలలో ఒకదానికొకటి పోటీపడుతూ మత మార్పిడి చట్టాలను రూపొందించి క్రైస్తవులపై హింసను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగ హక్కులు కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు పులిగుజ్జు సురేష్ రాసిన స్వేచ్ఛ నుంచి చెరసాలలోకి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.



ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం

సుభాష్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

అమీర్‌పేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డివిజన్ సుభాష్‌నగర్‌లో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. 60 ఫీట్ల రోడ్డు అయ్యంగర్ బేకరీ నుంచి స్వామి టాకీస్‌కు వెళ్లే రోడ్డు మార్గం సుభాష్‌నగర్‌లో ఉన్న విగ్రహాన్ని రాత్రి వేళలో రాళ్లతో కొట్టి ధ్వంసం చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. శనివారం ఉదయం దళిత సంఘం నేతలు సంతోష్‌కుమార్, రామేశ్వరం రమేష్, ప్రసాద్ తదితరులు ఘట న స్థలానికి వచ్చి ఆందోళన చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాపుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

యూసుఫ్‌గూడలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఆదివారం వార్ 2 సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా యూసుఫ్‌గూడ పోలీస్ లైన్స్ ప్రాంతంలో సాయంత్రం ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జూబ్లీ చెక్‌పోస్ట్, యూసుఫ్‌గూడ బస్తీ మధ్యలో వాహనాలను మళ్లిస్తామని తెలిపారు. జూబ్లీ చెక్‌పోస్ట్ నుంచి యూసుఫ్‌గూడ వైపునకు వచ్చే వాహనాలను కృష్ణానగర్ జంక్షన్ శ్రీనగర్ కాలనీ వైపునకు, మైత్రివనం వైపు నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్లే వాహనాలను యూసుఫ్‌గూడ బస్తీ, ఆర్‌బీఐ క్వార్టర్స్ మీదుగా కృష్ణానగర్ జంక్షన్ వైపునకు మళ్లిస్తారు. మైత్రివనం వైపు నుంచి బోరబండ వైపునకు వెళ్లే వాహనాలను సవేరా ఫంక్షన్ హాల్, కృష్ణకాంత్ పార్కు, కళ్యాణ్‌నగర్ వైపునకు, బోరబండ నుంచి మైత్రివనం వైపునకు వెళ్లే వాహనాలను కళ్యాణ్ నగర్ జంక్షన్, జీఎస్‌టీ కాలనీ మీదుగా ఎస్ఆర్‌నగర్ వైపునకు మళ్లిస్తారు. ఈ రూట్లలో తిరిగే వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి రద్దీని నివారించాలని ఆయన కోరారు.

గిరిజనులు, ఆదివాసీల హక్కులు సాధించుకోవాలి

- **ఆదిలాబాద్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి**
- **గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్‌వినాయక్ డిమాండ్**



ట్యాంక్‌బండ్ కొమురం భీమ్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్ వినాయక్, గౌరవ అధ్యక్షుడు నాగు, కళాకారులు

కవాడిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గిరిజనులు ఆదివాసీలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్‌వినాయక్ పిలుపునిచ్చారు. అదిలాబాద్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకొని శనివారం ట్యాంక్ బండ్‌పై ఉన్న కొమురంభీమ్ విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా గిరిజనులు దింసా, వివిధ వేష. ధారణలతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిరిజన ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు వివేక్‌వినాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్‌కె నాగులు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆదివాసీల సమగ్రాభివృద్ధి కోసం ఆదివాసీ బంధు పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొమురం భీమ్ జల్ జమీన్, జంగల్ కోసం పోరాటం చేశారని అన్నారు.

కొమురం భీమ్‌కు భారతరత్న అవార్డు ఇప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. గిరిజన సాధికారత 2010ని తక్షణమే అమలు చేయాలని, ఎస్టీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ కాన్సెప్ట్‌ను తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు జంగేశ్వర్, గిరిజన ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి సోయం ప్రభాకర్, కోశాధికారి సోయం గోవర్దన్, జాయింట్ సెక్రటరీ యాదగిరి, కుమరం నరసింగరావు, కళాకారులు పాల్గొన్నారు.



మహనీయుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్లు, ఏఎస్‌యూ నాయకులు

అంతరిస్తున్న జాతులపై పరిశోధనలు జరగాలి

- **ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డైసీ**

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాలలో ఆదివాసీలు, వెనుకబడిన జాతులపై అధ్యయనం చేసి సమాజంలో ఆయా జాతుల ఉనికికి గుర్తింపును తీసుకురావాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ఉస్మానియా యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ.డైసీ గుర్తు చేశారు. ఓయూ ఎస్సీ ఎస్టీ సెల్, ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ (ఏఎస్‌యూ) ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఐ.డైసీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా నేటికీ సమాజంలో అసమానతలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక జాతులు అంతరించిపోయే దుస్థితిలో ఉన్నాయంటే సమాజంలో కొన్ని వర్గాల ప్రజలకే సంక్షేమం, అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రొఫెసర్ రేగ రాజేందర్ మాట్లాడుతూ... నేటికీ ఆదివాసీ జాతులలో విద్య, వైద్యం, ఆరోగ్యం అందక అడవులకే పరిమితమవుతున్నారని అన్నారు. ఆదివాసీ సమాజంపై విస్తృతంగా పరిశోధనలు, డాక్యుమెంటేషన్ ఏర్పాటు చేసి ఆదివాసీ సంస్కృతి, వేల్పులు, జాతర్లపై ప్రజలకు అవగాహన కల్పించి జాతిని జాగృతం చేయాల్సిన బాధ్యత ఆదివాసీ విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ జి.ఉపేందర్, మైనారిటీ సెల్ డైరెక్టర్ హమీద, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ ఊకే రాము, ప్రభుత్వ లీగల్ సెల్ అధికారి సుష్మ, ఆదివాసీ పరిశోధక విద్యార్థులు అరుణ్ కుమార్, కల్తీ వెంకన్న, బొచ్చు నరేష్, కుంజ కోటి, పీజీ విద్యార్థులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రుద్రసహిత చండీ హోమం

కవాడిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాస పౌర్ణమిని పురస్కరించుకొని లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో శనివారం రుద్రసహిత చండిహోమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాత్విక్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో అమ్మవారికి తెల్లవారు జాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం భక్తుల సమక్షంలో రుద్ర సహిత చండీహోమం నిర్వహించారు.

బోనాలకు అమ్మవారి ఆలయాల ముస్తాబు



బోయగుడా ఉప్పలమ్మ దేవాలయం



న్యూబోయగుడాలోని నల్లపోచమ్మ మహాకాళి అభయాంజనేయ ఆలయ ద్వారం



ఐడీహెచ్ కాలనీ శ్రీ త్రిశక్తి ఉప్పలమ్మ తల్లి దేవాలయం

పద్మారావునగర్, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): నగరంలో అత్యంత ఘనంగా నిర్వహించే బోనాల జాతరకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆదివారం బోనాలు, సోమవారం రంగం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బన్సీలాల్‌పేట్, బోయగుడా,బండమైసమ్మనగర్, చాచా నెహ్రూ నగర్, ఐడీహెచ్‌కాలనీ, గొల్లకొమురయ్య కాలనీ, గాంధీనగర్ తదితర ప్రాంతాలలోని ఆలయాలలో పండగ వాతావరణం నెలకొంది. ఆనందోత్సవాల నడుమ నిర్వహించే అమ్మవారి బోనాల వేడుకలకు బోయగుడా ఐడీహెచ్ కాలనీలోని నల్లపోచమ్మ, శ్రీ త్రిశక్తి లక్ష్మీ ఉప్పలమ్మ దేవాలయం, బోయగుడాలోని నల్లపోచమ్మ ముత్యాలమ్మ దేవాలయం, బండమైసమ్మ దేవాలయం, రేణుకా ఎల్లమ్మ దేవాలయం, సీసీ నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయం, బోయగుడా ఉప్పలమ్మ దేవాలయం, న్యూబోయగుడాలోని నల్లపోచమ్మ శ్రీమహాకాళి అభయాంజనేయ దేవాలయం, గాంధీనగర్ లోని నల్లపోచమ్మ నాగదేవత రేణుకా ఎల్లమ్మ దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. బోనాలతో సాకలతో అమ్మవారి మొక్కులు తీర్చు కోవటానికి ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. వేడుకలకు ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.